



అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక

అనంతపురం శ్రీ సత్యసాయి 5
ఆదివారం 23 నవంబర్ 2025

# శ్రీ సత్యసాయి బాబా శత జయంతి ప్రత్యేక సమావేశానికి హాజరైన భారత రాష్ట్రపతి

పుట్టపర్తి, నవంబర్ 22 (అనంత ప్రభ)
శ్రీ సత్యసాయి బాబా శత జయంతి వేడుకలను పురస్కరించుకొని ఈరోజు (2025 నవంబర్ 22) ఆంధ్రప్రదేశ్ పుట్టపర్తిలోని ప్రశాంతి నిలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశానికి భారత రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము హాజరయ్యారు.

ఈ సందర్భంగా రాష్ట్రపతి మాట్లాడుతూ.. పురాతన కాలం నుంచి మన సాధువులు, ఋషులు వారి చర్యలు, మాటల ద్వారా సమాజానికి మార్గనిర్దేశం చేస్తున్నారని అన్నారు. ఈ మహాత్ములు సమాజ సంక్షేమం కోసం అనేక పనులు చేశారని.. అటువంటి గొప్ప వ్యక్తులలో శ్రీ సత్యసాయి బాబా ఒక ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉన్నారని పేర్కొన్నారు. ఆయన ఎల్లప్పుడూ సమాజ సంక్షేమం కోసం పని చేశారని అన్నారు. 'మానవ సేవయే మాధవ సేవ' అనే నమ్మకాన్ని శ్రీ సత్యసాయి బాబా ప్రధానంగా తెలియజేస్తూ.. ఈ ఆదర్శాన్ని అనుసరించమని భక్తులకు సూచించారని తెలిపారు. ఈ విధంగా ఆయన ఆధ్యాత్మికతను ప్రజా సంక్షేమం వైపు మళ్లించారని వ్యాఖ్యానించారు. ఆయన ఆధ్యాత్మికతను నిస్వార్థ సేవ, వ్యక్తిగత పరివర్తనతో మేళవించారన్న ఆమె.. కోట్లాది మందిని సేవా మార్గాన్ని అనుసరించేతి ఆయన ప్రేరేపించారని అన్నారు.

ఆదర్శాలను ఆచరణలోకి తీసుకొచ్చేందుకు శ్రీ సత్యసాయి బాబా అనేక సామాజిక సంక్షేమ కార్యక్రమాలను చేపట్టారని రాష్ట్రపతి అన్నారు. విద్యార్థులకు అత్యుత్తమ నాణ్యత గల ఉచిత విద్యను శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ అందిస్తోందని పేర్కొన్నారు. ఇది విద్యా నైపుణ్యాన్ని వ్యక్తిగత వికాసంతో మిళితం చేస్తుందని అన్నారు. విద్యతో పాటు నాణ్యతతో కూడిన ఉచిత వైద్య సంరక్షణ ద్వారా కూడా సత్యసాయి బాబా లక్ష్యం ముందుకు సాగుతోందని ఉద్ఘాటించారు. ఈ ప్రాంతంలోని వేలాది కరువు పీడిత గ్రామాలకు తాగునీటిని అందించడం కూడా ఆయన దార్శనికత అందించిన ఫలితమేనని ఆమె పేర్కొన్నారు

సత్యసాయి బాబా సందేశాలైన 'అందరినీ ప్రేమించు.. అందరికీ సేవ చేయి', 'ఎల్లప్పుడూ సహాయం చేయి.. ఎప్పుడూ బాధ పెట్టకు' అనేవి శాశ్వతమైనవి, సా-



ర్వత్రికమైనవని రాష్ట్రపతి అన్నారు. 'ప్రపంచం మన పాఠశాల.. సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ, అహింస అనే ఐదు మానవ విలువలు మన పాఠ్యాంశాలు' అని ఆయన నమ్మేవారని పేర్కొన్నారు. ఆయన బోధించిన మానవ విలువలు అన్ని సంస్కృతులకు, అన్ని కాలాలకు సరిపోతాయని అన్నారు.

'దేశమే ప్రథమం' అనే స్ఫూర్తికి అనుగుణంగా దేశ నిర్మాణం అనేది అన్ని సంస్థల కర్తవ్యం అని రాష్ట్రపతి అన్నారు. ఈ విషయంలో ఆధ్యాత్మిక సంస్థలు ముఖ్యమైన సహకారాన్ని అందించగలని తెలిపారు. ప్రజల జీవితాన్ని మరింత సులభతరం చేసేందుకు భారత ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోందని.. వీటి ద్వారా ప్రజలు ప్రతిభ, సామర్థ్యాలను దేశాభివృద్ధి కోసం సద్వినియోగం చేసుకునే వీలు ఉంటుందని అన్నారు. ఈ దిశగా కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు అన్ని ధార్మిక సంస్థలు, స్వచ్ఛంద సంస్థలతో సహా ప్రైవేటు రంగం, ప్రజలు సహకారించాలని ఆమె పిలుపునిచ్చారు. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలనే లక్ష్యాన్ని సాధించటంలో ఇది సహాయపడుతుందని రాష్ట్రపతి అన్నారు.

## రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పుట్టపర్తి విమానాశ్రయంలో ఘనస్వాగతం





పుట్టపర్తి, నవంబర్ 22 (అనంత ప్రభ)
పుట్టపర్తి విమానాశ్రయంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కు ఘన స్వాగతం పలికిన సీఎం చంద్రబాబు, మంత్రులు నారా లోకేష్ బాబు,అనగాని సత్యప్రసాద్, సత్యకుమార్,సవిత,కందుల దుర్గేష్,ఎమ్మెల్యేలు పల్లె సింధూర రెడ్డి తోపాటు సహచర ఎమ్మెల్యేలు,ఎంపీలు
భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతోత్సవాలలో పాల్గొనేందుకు శనివారం ఉదయం పుట్టపర్తి విమానాశ్రయానికి చేరుకున్న రాష్ట్రపతి ద్రౌపతి ముర్మూ కు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తోపాటు రాష్ట్ర విద్యా, ఐటీ శాఖ మంత్రివర్యులు నారా లోకేష్, రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్, రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖ మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్, రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమం, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమం,చేనేత మరియు జౌళి శాఖ మంత్రివర్యులుశ్రీమతి ఎస్.సవిత, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, హిందూపురం ఎంపీ బికే. పార్థసారథి, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు, 13వ నెహ్రూ యువ కేంద్రం జాతీయ వైస్ చైర్మన్, బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యులు విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, సీసీఎల్ఏ %ౘ% స్పెషల్ సిఎస్‌జయలక్ష్మి, శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్, డిఐజి షిమోషీ, జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్, జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, తదితరులు పుష్పగుచ్చాలు అందజేసి ఘన స్వాగతం పలికారు.
అక్కడినుంచి ప్రశాంతి నిలయంలో సత్యసాయి మహా సమాధిని దర్శించుకున్నారు. అనంతరం సత్యసాయిబాబా జయంతి వేడుకల్లో పాల్గొననున్నారు

## హెచ్.ఐ.వి. తో జీవిస్తున్న వారికి అండగా నిలుద్దాం


పుట్టపర్తి, నవంబర్ 22 (అనంత ప్రభ)
ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ మండలి ప్రాజెక్టు డైరెక్టర్ ఆదేశాల మేరకు హెచ్ఐవి తో జీవిస్తున్న మరియు ప్రభావిత పిల్లలతో వారి అవసరాల పై సమీక్షించారు. బుడ్డప్ప నగర్ లోని మై భారత్ (నెహ్రూ యువ కేంద్ర) కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఈ కార్యక్రమం జరిగింది. దీనికి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఈబి దేవి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హెచ్.ఐ.వి. జీవిస్తున్న పిల్లలు ఆత్మ న్యూనతకు లోనవకుండా వారి చదువుపై దృష్టి సారించాలని సూచించారు. హెచ్.ఐ.వి అనేది ఇప్పుడు చికిత్స అందుబాటులో ఉన్న వ్యాధి అని, చికిత్సా సంబంధ విషయాలలో ఏవైనా అనుమానాలు, ఇబ్బందులు ఉన్నట్లయితే ఎఆర్టి కేంద్రం వైద్యాధికారిని సంప్రదించాలని సూచించారు. జిల్లా లెప్రసి, ఎయిడ్స్ మరియు క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ జయలక్ష్మి మాట్లాడుతూ హెచ్.ఐ.వి అనేది భయపడవలసిన వ్యాధి కాదని, డయాబెటిస్, హైపర్ టెన్షన్ వంటి వ్యాధుల్లాగే దీర్ఘకాలిక వ్యాధి అని తెలిపారు.
విద్యాశాఖ నుండి హాజరైన డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మల్లారెడ్డి మాట్లాడుతూ విద్యాసంబంధ విషయాలలో హెచ్.ఐ.వి. తో జీవిస్తున్న పిల్లలకు ఎటువంటి సహకారం కావాలన్నా అందించేందుకు తమ శాఖ ఎప్పుడు అందుబాటులో ఉంటుంది తెలిపారు. కేవలం చదువు మాత్రమే ఒక వ్యక్తిని ఉన్నత స్థానంలో నిలబెడుతుందని, కాబట్టి హెచ్ఐవితో జీవిస్తున్న విద్యార్థులు చదువుపై దృష్టి ఉంచాలని కోరారు. మహిళా శిశు సంక్షేమ శాఖ నుండి హాజరైన అనంతపురం అర్బన్ సిడిపిఓ అనూరాధమ్మ మాట్లాడుతూ తమ శాఖ ద్వారా అందిస్తున్న పథకాలను



వివరించారు. ప్రతి ఒక్కరూ సమతుల, పోషకాహారం తీసుకోవాల్సిన అవసరాన్ని ఆమె వివరించారు. తెలుగు నెట్వర్క్ ఆఫ్ పాజిటివ్ పీపుల్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ వీరాంజనేయులు మాట్లాడుతూ తమ సంస్థ గత 20 సంవత్సరాలుగా హెచ్ఐవితో జీవిస్తున్న వారి సమస్యలను పరిష్కరించేందుకు నిరంతరం ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసుకొని వారి యొక్క జీవన స్థితిగతులను మెరుగుపరిచేందుకు కృషి చేస్తుందని, హెచ్ఐవి తో జీవిస్తున్న పిల్లలు ఎటువంటి సమస్యలు ఉన్న తమ సంస్థ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎయిడ్స్ నియంత్రణ క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ వెంకటరత్నం, సూపర్వైజర్ జీవీ రమణ, క్లస్టర్ ప్రివెన్షన్ ఆఫీసర్ ఇవి రమణ, అనంత నెట్వర్క్ జిల్లా ప్రెసిడెంట్ రామకృష్ణారెడ్డి, రామాంజనేయులు, వారి సిబ్బంది, లింక్ వర్కర్ స్కీం డి ఆర్ పి రమేష్ యాదవ్, రిడ్స్ పి యు ప్రాజెక్టు మేనేజర్ నరేష్, వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## హిందూజా ఫైనాన్స్ వల్ల రోడ్ పాలైన కుటుంబం

ఆత్మకూరు, నవంబర్ 22 (అనంత ప్రభ)
ఆత్మకూరు ఆర్. బి. ఐ గైడెలెన్స్ ని ఫాలో అవ్వకుండా. హై కోర్ట్ ఆర్డర్ ని లెక్కచేయ్యకుండా, డెబిట్ రికవరీ ట్రిబ్యునల్ లో కేసు పెండింగ్ ఉండగా హిందూజ ఫైనాన్స్ ఒక పేద కుటుంబాన్ని రోడ్డు లోకి లాగింది.. వన్ టైం సెటిల్మెంట్ కి టైం ఇవ్వమని అడుగగా ఒప్పుకోకపోవడంతో కోర్ట్ ను ఆశ్రయించిన బాధితులు. హైకోర్టు డి. ఆర్. టి. కి 22లోపు కేసు విచారణ జరిపి మెరిట్స్ పైన పిటిషన్ %ఝా% ని కన్సిడర్ చెయ్యమని స్టే ఇవ్వగ, డి. ఆర్. టి. కేసు ని 24/11 /2025 అనగా సోమవారం కి వాయిద వేసింది. విచారణ పెండింగ్ లో ఉండగానే హిందూజ ఫైనాన్స్ బలవంతం గా హౌస్ లో ఉన్న వాళ్ళని బయటికి ఈడ్చి సీజ్ చెయ్యడం జరిగింది.. హై కోర్ట్ స్టే చూపించిన.. లెక్క చెయ్యని హిందూజ ఫైనాన్స్. సిబ్బంది.
దేనితో రోడ్డు న పడ్డ ఫైనాన్స్ వారికీ జాలి దయ లేకుండా కుటుంబం. ఇంటినుండి బయట


BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL -2, HYDERABAD
AT 1st FLOOR, TRIVANI COMPLEX, ABIDS, HYDERABAD

S. A. No. Of 2025

Between:
1. SHULAM ESHWARAIH TARMANGI ARJUN,
2. SMT. T. KUSUMA ...Applicants

1. Authorised Officer and Legal Manager
2. Hinduja Housing Finance Ltd,
Rep. by C. Naga Narasimhulu ...Respondents

Memo

It is most respectfully submitted that the Hon'ble High Court Andhra Pradesh vide order dated 19.11.2025, was pleased to direct this Hon'ble Debt Recovery Tribunal to consider the stay application filed by the Applicants herein and to dispose of the same on merits on or before 22.11.2025. The copy of the said order of the Hon'ble High Court is also enclosed herewith for your kind perusal.
In view of the above, it is most humbly prayed that the said order copy may be taken on record and the matter be heard on its merits in accordance with law.

Place: Hyderabad
Date: 21.11.2025 Counsel for the Applicant

లోడబ్ల్యా. డబ్ల్యా వంట చేసుకుంటూ అక్కడే చలిగాలికి ఒక్కటి,రెండు సంవత్సరాల పిల్లలతో ఉన్నఆ కుటుంబం దిక్కుతోచని స్థితి లో ఉన్న వారి కుటుంబానికి హిందూజా ఫైనాన్స్ వారు ఆ కుటుంబానికి గడువు ఇచ్చిన చో వారి కష్టాలు కొద్దిగా కోర్ట్ లో ఉన్న వారి సమస్యలను కూడా లెక్క చేయకుండా ఆ కుటుంబంను వేదించడం జరిగింది.దీని పైన జిల్లా ఉన్నత అధికారులు హిందూజా ఫైనాన్స్ అధికారుపైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు మరియు జిల్లా ఎస్. పి. ని పత్రిక ముకంగా తెలిపారు.

## శింగనమల క్రాస్ లో 21 వ వారం పూర్తి చేసుకున్న సందర్భంగా అన్నదాన కార్యక్రమం

శింగనమల, నవంబర్ 22 (అనంత ప్రభ)
శనివారం స్వామి వారి భక్తులు ఇంటి దేవుడైన వంటి శ్రీ ఋషి శృంగ మహాముని శ్రీ రంగరాయల వారి జ్ఞాపకార్థం పూజా కార్యక్రమం అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించిన ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ జె.రామ్ చరణ్ యాదవ్ ఈరోజు అన్నదాత సింగనమల గ్రామానికి చెందిన బలిజ పూల గోవిందు వారు, కుటుంబ సమితంగా స్వామివారి దర్శించుకుని భక్తిశ్రద్ధలతో స్వామివారికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు అనంతరం స్వామి వారి అన్న ప్రసాద్ కార్యక్రమంలో పాల్గొన్నారు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న సింగనమల ఎంపీడీవో భాస్కర్ రాయల్, ఉల్లికల రంగారెడ్డి, పాల్గొని స్వామివారి సన్నిధిలో బలిజ పూల గోవిందు కు సింగనమల ఎంపీడీవో భాస్కర్ రాయల్ , పూల గోవింద్ కి శాలువా కప్పి సన్మానించారు అలాగే స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు ఎంపీడీవో మాట్లాడుతూ కుటుంబ సభ్యులందరికీ స్వామివారి ఆశీస్సులు ఉండాలని కోరారు , జె.రామ చరణ్ యాదవ్ మాట్లాడుతూ ,కార్యక్రమానికి సహకరించిన స్వామివారి భక్తులందరికీ వారికి కుటుంబ సభ్యులందరికీ స్వామివారి ఆశీస్సులు ఉండాలని కోరుకుంటూ వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు స్వామివారి భక్తులు ఈ కార్యక్రమానికి 21 రాలు. స్వామివారి భక్తుడు అన్నదనానికి, ప్రతి వారం టమోటా బాక్సు , గోవిందరాయునిపేట ఏ కుల కూరగాయలు మండి ఆది నర్సింహులు కూరగాయలు, అందిస్తున్నారు,అలాగే అనంతపురం భాస్కర్ రాయల్ మండివారు పచ్చిమిరపకాయలు అందిస్తున్నారు, , స్వామివారి భక్తులు గా సహకరించినందుకు స్వామివారి ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్న ఈ కార్యక్రమంలో పాల్గొన్న చాకలి వెంకటేష్, అలంకరణపేట రంగారెడ్డి, శివపురం కొళ్ల శ్రీనివాసులు, నాగిరెడ్డి, పెద్దరాజు, పూజారి నారాయణస్వామి, మంగళ





ఆదినారాయణ, కప్పల వీరన్న సుధాకర రుషింగు, పవన్, నారాయణస్వామి నల్లప్ప , విజయ్, అనిల్, ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు శివ,రాజు,ప్రకాష్ యాదవ్, సా-ౄములు,మండల ప్రజలు జిల్లా ప్రజలు అనేక రాష్ట్రాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## తాడిపత్రి ఐసిడిఎస్ సిడిపిఓ సాజిదా బేగం ఆధ్వర్యంలో మిషన్ శక్తి సంబల్ కార్యక్రమం





తాడిపత్రి, నవంబర్ 22 (అనంత ప్రభ)
తాడిపత్రి మండలం సజ్జలదిన్నె గ్రామ సమీపంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఈరోజు తాడిపత్రి ఐసిడిఎస్ సిడిపిఓ సాజిదా బేగం ఆధ్వర్యంలో మిషన్ శక్తి సంబల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ సాజిదా బేగం మాట్లాడుతూ మిషన్ శక్తి సంబల్ అనేది మహిళల భద్రత మరియు సాధికారత కోసం భారత ప్రభుత్వం ప్రారంభించిన ఒక పథకమని ఈ పథకం ద్వారా బాల్య వివాహాల నిర్మూలన, బాలల హక్కులు, పాఠశాల విద్యార్థుల డ్రాప్ అవుట్, మహిళల భద్రత కొరకు హెల్ప్ లైన్ నంబర్లు మొదలైన వాటిపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. బేటి బచావో బేటి పడావో అనేది భారత ప్రభుత్వం ప్రారంభించిన ఒక పథకం అని, దీని ప్రధాన లక్ష్యం బాలికల సంక్షేమం మరియు సాధికారతను ప్రోత్సహించడం అని తెలిపారు. ఏ సమస్య వచ్చినా సంబంధిత అధికారులకు ధైర్యంగా తెలియజేయాలని విద్యార్థులకు సూచించారు. అదేవిధంగా సజ్జలదిన్నె 3, మరియు టైలర్స్ కాలనీ అంగన్వాడీ కేంద్రంలో ఈసీసీఈ డే కార్యక్రమం నిర్వహించడమైనది. ఈ సందర్భంగా తల్లులకు ప్రీస్కూల్ కిడ్స్, మెటీరియల్ గురించి అవగాహన కల్పిస్తూ ప్రతి ఒక్కరూ తమ పిల్లలను అంగన్వాడీ కేంద్రం నందు నమోదు చేసుకోవాలని తెలిపారు. అదేవిధంగా ఈ మాసం అంతర్జాతీయ దత్తత మాసం కనుక ఎవరైనా తమ పిల్లలను దత్తత ఇవ్వాలనుకున్న అదేవిధంగా పిల్లలను దత్తత తీసుకోవాలనుకునేవారు పాటించాల్సిన నియమాలు మరియు నిబంధనలు గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు ఉమాదేవి, లక్ష్మీదేవి, రామలక్ష్మి, అంగన్వాడి మరియు పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తల్లులు పాల్గొన్నారు

AP 4PG 23 11 2025 SUNDAY qxp_Layout 1 22-11-2025 09:50 PM Page 2



## లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో పల్లికి సేవ



ఉరవకొండ, నవంబర్ 22 (అనంత ప్రభ)
జిల్లాలో ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన పెన్నాహోబిలం లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో శనివారం అడ్డపల్లికి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో పూజలు అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. లక్ష్మీ నరసింహ స్వామి మూల విరాట్ వివిధ పుష్పాలతో సుందరంగా అలంకరించి ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు

## వైఎస్ జగన్ పర్యటన ఖరారు



రాప్తాడు, నవంబర్ 22 (అనంత ప్రభ)
వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటన ఖరారైంది. ఈ నెల 23న ఆయన రాప్తాడుకు రానున్నారు. పర్యటన షెడ్యూల్‌ను మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి శుక్రవారం మీడియాకు వెల్లడించారు. రాప్తాడులో 44వ జాతీయ రహదారిపై హెచ్‌పీ పెట్రోలు బంక్ ఎదురుగా ఏర్పాటు చేస్తున్న కల్యాణ మండపంలో తన సోదరుడు తోపుదుర్తి రాజశేఖర్‌రెడ్డి, తోపుదుర్తి నయనతారెడ్డి దంపతుల కుమార్తె మోక్షిత విష్ణుప్రియారెడ్డి, తేజేష్‌రెడ్డి వివాహానికి వైఎస్ జగన్ విచ్చేయనున్నట్లు చెప్పారు. ఇందుకోసం హెలిప్యాడ్ సిద్ధం చేసున్నారు. జగన్ పర్యటన నేపథ్యంలో భారీగా ప్రజలు తరలివచ్చే అవకాశం ఉండటంతో అందుకు తగ్గ ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదివారం ఉదయం 10 గంటలకు బెంగళూరులోని యలహంక నుంచి బయలుదేరుతారు. రోడ్డు మార్గంలో 10.20 గంటలకు జక్కూరు ఏరోడ్రోమ్‌కు చేరుకుంటారు. 10.30 గంటలకు జక్కూరు ఏరోడ్రోమ్ నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరుతారు. 11.30కు రాప్తాడులోని లింగనపల్లి రోడ్డులో బొమ్మేపర్తి గణపతి సచ్చిదానంద స్వామీజీ ఆశ్రమ ప్రవేశ ద్వారం సమీపంలో ఏర్పాటు చేస్తున్న హెలిప్యాడ్‌కు చేరుకుంటారు. 11.40కు హెలిప్యాడ్ నుంచి రోడ్డు మార్గంలో బయలుదేరుతారు. 11.55 గంటలకు కల్యాణ మండపానికి రోడ్డు మార్గాన చేరుకుంటారు. 11.55 నుంచి 12.15 గంటల వరకు పెళ్లి వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదిస్తారు. 12.25కు హెలిప్యాడ్‌కు చేరుకుంటారు. 12.30 గంటలకు రాప్తాడు హెలిప్యాడ్ నుంచి బయలుదేరుతారు. 1.30 గంటలకు జక్కూరు
ఏరోడ్రోమ్ బెంగళూరుకు చేరుకుంటారు. అక్కడి నుంచి 1.40 గంటలకు బయల్దేరి యలహంకలోని నివాసానికి చేరుకుంటారు

## ఉచిత బస్ పాస్ ఇవ్వడంలో నిర్లక్ష్యం.. ధర్నా చేపట్టిన దివ్యాంగులు



కళ్యాణదుర్గం, నవంబర్ 22 (అనంత ప్రభ)
ఉచిత బస్ పాస్ ఇవ్వడంలో నిర్లక్ష్యం వహించిన ఉద్యోగుల తీరుపై దివ్యాంగుల సంఘం నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం కళ్యాణదుర్గం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద ప్రధాన రోడ్డుపై దివ్యాంగులు బైఠాయించి నిరసన చేపట్టారు. 75 శాతం వికలాంగత్వం ఉన్నా ఉచిత బస్‌పాస్ ఇవ్వకుండా ఆర్టీసీలోని హెడ్ క్లర్క్ నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తమపై నిర్లక్ష్యం వహిస్తూ దుర్భాషలాడుతున్నారని వారు వాపోయారు. తమకు న్యాయం జరిగే వరకు అక్కడి నుంచి కదలేది లేదన్నారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని వారికి సర్ది చెప్పారు. దివ్యాంగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి రాజేష్ , జిల్లా అధ్యక్షుడు వసంత కుమార్, పట్టణ అధ్యక్షుడు ఉద్దీప్ సింహ, రూరల్ అధ్యక్షుడు దొనస్వామి తదితరులు నిరసనలో పాల్గొన్నారు.

## మీ డబ్బు.. మీ హక్కు'పై అవగాహన కల్పించండి

అనంతపురం, నవంబర్ 22 (అనంత ప్రభ)
లావాదేవీలు నిర్వహించకపోవడంతో ఖాతాల్లో నిలిచిపోయిన సొమ్మును డిపాజిటర్లు లేదా వారి వారసులకు చేర్చాలనే లక్ష్యంతో చేపట్టిన 'మీ డబ్బు.. మీ హక్కు' కార్యక్రమంపై అవగాహన కల్పించాలని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ బ్యాంకర్లకు సూచించారు. జేసీ శుక్రవారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో లీడ్ బ్యాంక్ మేనేజర్ నరేష్‌రెడ్డి, బ్యాంకర్లతో కలిసి 'మీ డబ్బు.. మీ హక్కు' పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యక్రమంపై ఖాతాదారులకు అవగాహన కల్పించాలని చెప్పారు. లీడ్ బ్యాంక్ మేనేజర్ మాట్లాడుతూ జిల్లాలో క్లెయిమ్‌లు కాని ఖాతాలు మొత్తం 4.87 లక్షలు ఉన్నాయన్నారు. వీటిలో రూ.107.65 కోట్లు నిల్వ ఉందన్నారు. వీటిలో వ్యక్తిగత డిపాజిటర్ల ఖాతాల్లో రూ.86.74 కోట్లు, సంస్థాగత ఖాతాల్లో రూ.8.80 కోట్లు, ప్రభుత్వ ఖాతాల్లో రూ.12.1 కోట్లు ఉన్నాయన్నారు. క్లెయిమ్‌లు కాని ఈ డిపాజిట్లను తిరిగి పొందేందుకు ప్రజలకు బ్యాంకులు సులభమైన మార్గాలను అందుబాటులో ఉంచాయన్నారు. ఖాతాదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కెనరా బ్యాంక్ ప్రధాన బ్రాంచ్ డీఎం హేమంత్, ఎస్‌బీఐ చీఫ్ మేనేజర్ శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.

## కోమలి నూతన గృహప్రవేశానికి ఆహ్వానం

- బళ్లారి బైపాస్ ఎస్టేట్ నందు ఉ. 9 గంటలకు నూతన గృహప్రవేశం
- బంధుమిత్రులు శ్రేయోభిలాషుల, స్నేహితులను
- గృహప్రవేశానికి ఆహ్వానించిన కోమలి భాస్కర్ రెడ్డి



అనంత, నవంబర్ 22 (అనంత ప్రభ)
కూడేరు మండలం కలగళ్ల గ్రామం వైఎస్ఆర్సిపి నాయకులు కోమలి భాస్కర్ రెడ్డి,అనంతపురంలోని బళ్లారి బైపాస్ ఎం వై ఆర్ ఫంక్షన్ హాల్ ఎదురుగా ఎస్టేట్లో నందు క్రీ,శే,కోమలి గంగమాలమ్మ %ు% కోమలి పుల్లారెడ్డి గారి ఆశీస్సులతో నూతన గృహప్రవేశాన్ని ఆదివారం ఉదయం 5 గంటల నుండి 6 గంటలలో తులాలగ్నం నందు నూతన గృహప్రవేశం ప్రారంభోత్సవం జరుగును. అనంతరం ఉదయం 9 గంటలకు శ్రీ సత్యనారాయణ వ్రతం నిర్వహిస్తారు. ఈ నూతన గృహ ప్రారంభోత్సవానికి శ్రీమతి కోమలి వెంకటేశ్వరమ్మ %ు% కోమల భాస్కర్ రెడ్డి, ఫోన్ నెంబర్ (9951601265u 8555896319) బంధువులను శ్రేయోభిలాషులను, స్నేహితులను మరియు వైఎస్ఆర్ పార్టీ అభిమానులను ఆహ్వానించడమైనది. అందరూ కుటుంబ సమేతంగా విచ్చేసి నూతన గృహ ప్రారంభోత్సవానికి హాజరై ఆశీర్వదించ వలసిందిగా మనవి

## నిరుపేదల దుకాణాలు తొలగింపు దుర్మార్గం

- ఉరవకొండ పట్టణంలో పేదలకు ఒక న్యాయం, ధనికులకు ఒక న్యాయమా
- కూటమి పాలనలో అధికారులు పేదలపై పక్షపాతం



ఉరవకొండ, నవంబర్ 22 (అనంత ప్రభ)
ఉరవకొండ పట్టణంలో కూటమి ప్రభుత్వం వచ్చి రాగానే పేదలపై అధికారులు పక్షపాత ధోరణి అవలంబిస్తున్నారని నిరుపేదలు వేసుకున్న దుకాణాలను కక్షపూరితంగా తొలగిస్తున్నారని స్థానిక నిరుపేద ప్రజలు వాపోతున్నారు. బ్రతుకుతెరువుల రోజువారి జీవనం గడిపే పేదలు... రోడ్డు పక్కన వేసుకున్న చిన్నపాటి పేదల షెడ్లను ఆక్రమణల తొలగింపు పేరుతో అధికారుల కక్షపూరితంగా తొలగిస్తున్నారని ఇదిలా ఉండగా ధనికుల సంపన్నుల, తెదేపా పార్టీకి చెందిన సానుభూతిపరుల వేసుకున్న దుకాణాలు షెడ్లను యధాస్థితిగా వుంచిన వైనం కళ్లెదుటే అక్కడ కనిపిస్తోందని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ నియోజకవర్గంలో అధికారులు వ్యవహరిస్తున్న తీరు నిరుపేదలకు పూర్తిగా అన్యాయం జరుగుతోందని అధికారులు సంపన్నులకు ధనికులకు వత్తాసు పలుకుతున్నారని (ఇందుకు నిదర్శనమే అక్కడ కనిపిస్తున్న దుకాణమని) తెదేపా పార్టీ సానుభూతిపరులకు సంపన్నులకు ధనికులకు న్యాయం చేయడానికి అధికారులు అత్యుత్సాహం చూపిస్తున్నారని అధికారుల వ్యవహార శైలి చూస్తుంటే అక్కడ కనిపిస్తున్న సంపన్నుల షెడ్ దుకాణాన్ని తొలగించకపోవడమే ఇందుకు నిదర్శనమని స్థానిక పేదలు ఆగ్రహం వ్యక్తం చేశారు

## ఉదిరిపికొండ అంగన్వాడి కేంద్రంలో ఈ సి సి ఈ డే కార్యక్రమం



కూడేరు, నవంబర్ 22 (అనంత ప్రభ)
కూడేరు మండల పరిధిలోని ఉదరిపికొండ అంగన్వాడి కేంద్రం నందు శనివారం రోజున ఈ సి సి ఈ డే కార్యక్రమానికి నిర్వహించారు. ప్రతినెల 4 వ తేదీన శనివారం అంగన్వాడి కేంద్రాలలో ఈ సి సి ఈ దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిడిపిఓ మరియు ప్రథమ కోఆర్డినేటర్ హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ చిన్నపిల్లల యొక్క సంరక్షణ, మరియు చిన్న పిల్లల సమగ్ర కార్యాచరణ వారి యొక్క హక్కులపై అంగన్వాడీ టీచర్లకు ఆయా లకు అవగాహన కల్పించారు. ఈ సి సి ఈ దినోత్సవ కార్యక్రమానికి చిన్నపిల్లల తల్లిదండ్రులు మరియు గర్భిణీలు హాజరయ్యారు. అనంతరం ఈ కార్యక్రమంలో బాల్య వివాహాల నియంత్రణపై (అరికట్టడంపై) ప్రస్తావించారు. చిన్న వయసులో పెళ్లి చేసుకోవడం ద్వారా ఆర్థిక మానసిక శారీరిక ఇబ్బందులు ఎదురవుతాయని తద్వారా టీనేజీ ప్రెగ్నెన్సీకి కారణం అవుతుందని పుట్టబోయే పిల్లలతో పాటు తల్లి కూడా త్వరగా మరణించే అవకాశం ఎక్కువగా ఉంటాయని తొందరపడి చిన్నపిల్లలకు బాల్య వివాహాలు జరపకూడదని ఆడపిల్లలకు 18 సంవత్సరాలు మగ పిల్లలకు 21 సంవత్సరం నిండిన తర్వాతే పెళ్లిళ్లు చేయాలని తొందరపడి బాల్యవివాహాలు చేస్తే చిన్నపిల్లలు యొక్క భవిష్యత్తు పాడవుతుందని వారన్నారు. చిన్న వయసులోనే బాల్య వివాహాలు చేసిన మరియు చేయడానికి ప్రయత్నించిన చట్టరీత్యా చర్యలు ఉంటాయని 1 లక్ష రూపాయలు జరిమానా తో పాటు మూడేళ్లు జైలు శిక్ష ఉంటుందని సిడిపిఓ డాక్టర్ బి.ఎన్ శ్రీదేవి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ డాక్టర్ బి.ఆర్ శ్రీదేవి, కోఆర్డినేటర్ రామ్మోహన్, అంగన్వాడీ టీచర్స్ శ్యామల, ఆయా చిన్నపిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశం సందర్శన



కూడేరు, నవంబర్ 22 (అనంత ప్రభ)
కూడేరు మండల పరిధిలోని ఉన్నత పాఠశాల యందు జరిగిన క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశాన్ని అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ వేణుగోపాల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఉపాధ్యాయులకు తగు సూచనలు చేశారు. ఈ సమావేశాలు ఉపాధ్యాయులకు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటాయని విద్యార్థుల్లో సంపూర్ణ పరిజ్ఞానాన్ని పెంపొందించేలా మరియు ఇక్కడ జరిగిన విషయాలు అంశాలు తరగతి గదిలో కచ్చితంగా అమలుపరచాలని తెలియజేశారు. ముఖ్యంగా ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు రాబోవు డిసెంబర్ నుంచి నేను నూరు రోజుల పాఠ్యాంశ ప్రణాళిక రాష్ట్ర అధికారుల నుంచి సమాచారం వస్తుందని దానికి ఉపాధ్యాయులు అందరూ సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఫండమెంటల్ లిటరరీ మరియు న్యూమరారి అనే వినూత్నమైన కార్యక్రమాన్ని ప్రాథమిక పాఠశాలలో ప్రవేశపెట్టడం జరిగిందని ఈ కార్యక్రమం నిపుణభారత్ అనే కేంద్ర ప్రభుత్వం యొక్క కార్యక్రమముగా చెప్పుకోవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ప్రాథమిక స్థాయిలో విద్యార్థులకు పునాది అభ్యసనా ఫలితాలను సాధించే దిశగా ఈ కార్యక్రమం అమలు చేయడం జరుగుతుందని తెలిపారు ప్రాథమిక స్థాయిలో విద్యార్థుల గైర్హాజరు లేకుండా చూడాల్సిన బాధ్యత ప్రాథమిక ఉపాధ్యాయులు మరియు ప్రధానోపాధ్యాయుల మీద ఉందని తెలిపారు. కార్యక్రమంలో హెడ్మాస్టర్ శ్రీదేవి ఆంజనేయులు, శంకర్ గాయత్రి, ధనుంజయ పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పంటల బీమా పథకాలు అస్తవ్యస్తం



అనంతపురం, నవంబర్ 22 (అనంత ప్రభ)
రబీలో పంటల బీమా పథకాలపై చంద్రబాబు సర్కారు నోరు మెదపడం లేదు. అమలులోకి వచ్చినట్లు చెబుతున్నా... రైతులు వినియోగించుకునేలా వ్యవసాయశాఖ ఇంకా బహిరంగ ప్రకటన చేయకపోవడం విశేషం. 2019%-%24 మధ్య కాలంలో రైతులకు ఎలాంటి ఇబ్బందీ లేకుండా ఈ%-%క్రాప్ ఆధారంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సర్కారు ఉచితంగా వాతావరణ బీమా, ఫసల్‌బీమా పథకాలు అమలు చేసిన విషయం తెలిసిందే. రైతులపై నయాపైసా భారం మోపకుండా ఉచితంగా అమలు చేయడంతో పాటు నాలుగేళ్ల పాటు పెద్ద మొత్తంలో బీమా కింద పరిహారం అందించారు. అయితే చంద్రబాబు ప్రభుత్వం అధికారంలో రాగానే గత రబీ నుంచి ఉచిత బీమా పథకాలకు మంగళం పాడింది. రైతు

లపై ప్రీమియం భారం మోపడంతో పాటు బీమా పథకాలను అస్తవ్యస్తంగా మార్చేశారు. 2023 ఖరీఫ్, రబీ, 2024 ఖరీఫ్, రబీకి సంబంధించి ఇప్పటికీ బీమా కింద రైతులకు పైసా పరిహారం ఇవ్వకుండా మోసం చేస్తున్న పరిస్థితి నెలకొంది.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బాణా నాగేశ్వర్ రెడ్డి



తాడిపత్రి, నవంబర్ 22 (అనంత ప్రభ)
అనంతపురం జిల్లా తాడిపత్రి బెడదల భాస్కర్ రెడ్డి కుమార్తె వివాహ ఆహ్వానం మేరకు హాజరై ఏఎన్ఆర్ కళ్యాణ మండపంలో నూతన వధూవరులు ప్రతిమ, మాధవరెడ్డి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన ఆంధ్రప్రదేశ్ హిందుస్థాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఆలయ చైర్మన్ బాణా నాగేశ్వర్ రెడ్డి ఆయనతోపాటు జిల్లా సమాచార హక్కు ఉపాధ్యక్షులు NMDSS గౌరవ అధ్యక్షులు కోటిగంటి నబి రసూల్, తదితరులు

## మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజానాథ్ మాతృవియోగం సంతాపం తెలిపిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆలూరు సాంబశివారెడ్డి



శింగనమల, నవంబర్ 22 (అనంత ప్రభ)
మాజీ మంత్రి, శింగనమల నియోజకవర్గ సమన్వయకర్త డా. సాకే శైలజానాథ్ మాతృమూర్తి సాకే గంగమ్మ.పార్థివ దేహానికి, వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి %ు% ఎన్నారై కో%-%ఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు.
అనంతపురం నాయక్‌నగర్‌లోని శైలజానాథ్ నివాసానికి వెళ్లి పరామర్శించిన ఆలూరు సాంబశివారెడ్డి , ఆమె పవిత్రాత్మకు శాంతి చేకూరాలని దేవుని ప్రార్థిస్తూ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు

## కల్లూరు మార్కెట్ సబ్ యార్డు ని తనిఖీ చేసిన చైర్మన్ దండు శ్రీనివాసులు



శింగనమల, నవంబర్ 22 (అనంత ప్రభ)
శింగనమల మార్కెట్ యార్డు పరిధిలోని కల్లూరు మార్కెట్ సబ్ యార్డు ని తనిఖీ చేసిన శనివారం.శింగనమల మార్కెట్ యార్డు చైర్మన్ దండు శ్రీనివాసులు ఈ కార్యక్రమ%శీ% లో శింగనమల వ్యవసాయ మార్కెట్ కమిటీ అధికారులు పాల్గొన్నారు

## నాలుగేళ్ల నాటి మృతి కేసుపై విచారణ



అనంతపురం, నవంబర్ 22 (అనంత ప్రభ)
పొలం వివాదం నేపథ్యంలో తన తండ్రిని పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి అప్పటి తాడిపత్రి డీఎస్పీ చైతన్య, పెద్దపప్పూరు ఎస్సై గౌస్ మహమ్మద్ బాషాలే కొట్టి చంపారని పెద్దపప్పూరు మండలం సోమనపల్లికి చెందిన నారాయణ కుమారుడు నాగేంద్ర విచారణాధికారి ముందు స్టేట్‌మెంట్ ఇచ్చాడు. సోమనపల్లికి చెందిన నారాయణ 2021 ఆగస్టు 2న అనుమానాస్పదస్థితిలో మృతిచెందాడు. గ్రామంలో పొలం రస్తా విషయంలో నారాయణకు, కుళ్లాయప్పకు మధ్య అప్పట్లోనే వివాదం నడిచింది. కుళ్లాయప్ప పోలీసులను ఆశ్రయిచడంతో విచారణ పేరుతో నారాయణను ఎస్సై మహమ్మద్‌బాషా డీఎస్పీ కార్యాలయానికి తీసుకెళ్లాడు. అయితే ఆ రోజు రాత్రి నారాయణ ఎంతసేపటికీ ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు కంగారుపడ్డారు. కొద్దిసేపటికి ఆశా కార్యకర్త ఫోన్ చేసి నారాయణ ఆసుపత్రిలో ఉన్నాడని చెప్పింది. అక్కడికెళ్లి చూడగా నారాయణ ఒంటిపై తీవ్ర గాయాలున్నాయి. చికిత్స పొందుతూ అదే రోజు ప్రాణాలు విడిచాడు. మృతదేహాన్ని ఇంటికి తీసుకెళ్లే క్రమంలో ఎస్సై గౌస్‌మహ్మద్‌బాషా అడ్డుకొని నారాయణను ఎవరో కొట్టారని విచారించాల్సి ఉందని చెప్పి శవాన్ని పోస్టుమార్టం గదికి తరలించాడని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. తర్వాత తమతో బలవంతంగా ఫిర్యాదు రాయించి సంతకాలు తీసుకున్నట్లు చెబుతున్నారు. అప్పట్లో ఈవిషయాన్ని వదిలిస్తే 5 ఎకరాల పొలం, రూ.5 లక్షల నగదుతో పాటు ఒక ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పడంతో గత్యంతరం లేక ఒప్పుకొన్నామన్నారు. దీనిపై బాధిత కుటుంబం కోర్టులో ప్రైవేట్ కేసు దాఖలు చేశారు. నారాయణ కుటుంబానికి జరిగిన అన్యాయంపై తాడిపత్రి ఎమ్మెల్యే అస్మిత్‌రెడ్డి అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తావించడంతో ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. అనంతపురం డీఎస్పీ శ్రీనివాసరావు శుక్రవారం సోమనపల్లికి వచ్చి నారాయణ కుమారుడిని విచారించారు. విచారణ కొనసాగుతుందని.. పూర్తయిన తర్వాత నివేదికను ఉన్నతాధికారులకు సమర్పిస్తామని డీఎస్పీ శ్రీనివాసరావు వెల్లడించారు.

AP 4PG 23 11 2025 SUNDAY qxp_Layout 1 22-11-2025 09:50 PM Page 3











## సమ్మర్‌లో ఈ కోల్డ్ కాఫీలతో బరువు తగ్గడం ఖాయం..



కాఫీ.. ఉదయాన్నే ఇది గొంతులో పడనిదే చాలా మందికి చాలా పనులు అవ్వవు. అంతలా దీనికి అడిక్ట్ అయిపోతారు. ఓ రకంగా ఇది స్ట్రెస్ బస్టర్ చాలా మందికి. దీనిని తాగడం వల్ల చాలా లాభాలు ఉన్నాయి. అయితే, ఏదైనా ఎప్పుడు, ఎలా, ఎంత తీసుకోవాలో అలానే చేయాలి. లేకపోతే రిజల్ట్స్ తేడా కొడతాయి. ఇప్పుడు ఈ సమ్మర్‌లో నార్మల్ కాఫీ కాకుండా, వెయిట్ తగ్గించే వెయిట్ లాస్ గురించి తెలుసుకుందాం.

కోల్డ్ కాఫీ..

ఈ కాఫీని కొద్ది మంది ఇష్టపడతారు. అయితే, సమ్మర్‌లో వేడిని తగ్గించి రిఫ్రెష్‌గా ఫీల్ అయ్యేందుకు కాఫీ లవర్స్ నార్మల్ కాఫీ బదులు దీనికి షిఫ్ట్ అవుతారు. దీనిని తాగడం వల్ల ఓ మైనస్ పాయింట్ ఏంటంటే.. ఇది క్యాలరీలను అమాంతం పెంచుతుంది. అయితే, అలా కాకుండా ఈ రుచిని ఆస్వాదిస్తూనే.. బరువు తగ్గాలంటే కొన్ని స్పెషల్ కాఫీల గురించి మీరు తెలుసుకోవాల్సిందే.

కోల్డ్ బ్రూయింగ్..

ఈ కాఫీ గింజలను గది ఉష్ణోగ్రత కంటే తక్కువగా ఉన్న నీటిలో 20 గంటల కంటే ఎక్కువసేపు ఉంచి తయారు చేస్తారు. దీనిని ఇంట్లోనే ఈజీగా ఎలా చేయాలంటే మీరు చేయాల్సిదిల్లా 1:12 నిష్పత్తితో రాత్రి నీటిలో కాఫీ గింజలను ఉంచి వాటిని మిక్సీ పట్టండి. దీనిని మీరు ఓ కేజి వరకూ చేసుకుని ఫ్రిజ్‌లో కూడా పెట్టుకోవచ్చు. దీనిని తీసుకుని కాఫీలా చేసుకుని పాలు లేకుండా. తీపి కోసం షుగర్, బెల్లం పొడి, తేనె వేసుకోవచ్చు. అయితే లేకుండా తాగితే బెటర్. ఒక వేళ తాగలేమనుకుంటే కాస్తా తక్కువ పరిమాణంలో షుగర్ ఆల్టర్నేటివ్స్ వేసి కొద్దిగా నిమ్మరసం వేసుకుని తాగండి. దీని వల్ల బరువు తగ్గుతారు.



దాల్చిన చెక్క కాఫీ..



దాల్చిన చెక్కలో ఎన్నో గుణాలు ఉన్నాయి. అవి బరువుని ఈజీగా తగ్గిస్తాయి. కప్పు బ్లాక్ కాఫీకి ఎస్ప్రెస్సో షాట్, చిటికెడు దాల్చిన చెక్క పొడి కలపండి. దీని వల్ల ఫ్యాట్‌ని కరిగించే కాఫీని త-యారు చేసుకోవచ్చు. దీని వల్ల మెటబాలిజం పెరుగుతుంది. దాల్చిన చెక్కలోని యాంటీ ఆక్సిడెట్స్ కెఫిన్‌తో కలిసి బరువు తగ్గించడాన్ని స్పీడ్‌గా చేస్తుంది.

## వేసవిలో రాగి జావ తాగితే ఎనర్జీతో పాటు ఆరోగ్యం కూడా



వేసవికాలంలో త్వరగా నీరసించిపోతారు. ఎండలో కాసేపు అలా వెళ్లివచ్చారంటే ఎనర్జీ అంతా కోల్పోయి నీరసంగా మారిపోతారు. అలాగే ఎండాకాలంలో ఏమీ తినాలనిపించదు. ఎక్కువగా దాహం వేస్తూ ఉంటుంది. అలా అని ఏదీ తినకుండా ఉంటే త్వరగా నీరసించిపోతాం. ఎండాకాలంలో డీహైడ్రేషన్ కు గురికావడం, వడదెబ్బ బారిన పడటం ఎక్కువగా జరుగుతుంది. వేసవికాలంలో ఉదయం తీసుకునే ఆహారం రోజంతా హుషారుగా పని చేయడానికి కావాల్సిన శక్తిని అందించేలా ఉండాలి. అందుకే వేసవి కాలంలో రాగి జావ తాగాలని న్యూట్రిషనిస్టులు సూచిస్తుంటారు.దీని వల్ల తక్షణ శక్తి రావడంతో పాటు, రోగనిరోధక శక్తి మెరుగుపడటం, శరీరానికి కావాల్సిన పోషకాలను అందిస్తుంది.

కాల్షియం సమృద్ధిగా ఉంటుంది: నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ స్టడీస్ ప్రకారం, ఇతర మిల్లెట్లు ధాన్యాలతో పోలిస్తే రాగుల్లో కాల్షియం ఎక్కువగా ఉంటుంది. పాలు కాకుండా కాల్షియం ఎక్కువగా ఉండేది రాగుల్లోనే. డయాబెటిస్ నియంత్రణలో సహాయపడుతుంది: గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉండటం వల్ల ఆకలి తక్కువగా వేస్తుంది. జీర్ణక్రియ వేగాన్ని మెయింటైన్ చేస్తుంది. రక్తంలో చక్కెర పరిధిని నియంత్రణలో ఉంచుంతుంది. రక్తహీనతతో పోరు: రాగుల్లో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. రక్తహీనత ఉన్న వారు, తక్కువ హిమోగ్లోబిన్ స్థాయిలు ఉన్న వారికి రాగి జావ ఒక వరం లాంటిది. ఇందులోని ఐరన్ రక్తహీనతను తగ్గిస్తుంది.

బరువు తగ్గడంలో సహాయం: రాగుల్లో అధిక మొత్తంలో ఉండే డైటరీ ఫైబర్ పొట్టను ఎక్కువసేపు నిండుగా ఉంచుతుంది. దీని వల్ల ఆకలి తగ్గుతుంది. ఇలా బరువు తగ్గడానికి దారితీస్తుంది. చర్మం సంరక్షణ: రాగుల్లో ఉండే మెథియోనిన్, లైసిన్ వంటి కీలక అమైనో ఆమ్లాలు చర్మ కణజాలాన్ని కాపాడతాయి. చర్మం ముడతలు పడకుండా చూస్తాయి. శరీరాన్ని రిలాక్స్ చేస్తుంది: ఆందోళన, డిప్రెషన్, నిద్రలేమితో బాధపడుతున్న వారు క్రమం తప్పకుండా రాగులు తీసుకుంటే మంచి ఫలితం ఉంటుందని మెడ్ ఇండియా 2000లో నిర్వహించిన అధ్యయనం పేర్కొంది. గ్లూటెన్ ఉండదు: గోధుమలతో పోలిస్తే రాగులు చాలా సులభంగా జీర్ణమవుతాయి. ఇందులో గ్లూటెన్ ఉండదు. ఇది శరీరంలో మరింత ఆల్కలీన్ మీడియంను సృష్టిస్తుంది.

రాగి జావ తయారీ విధానం: ౹ి రాగి పిండిని ముందుగా కొన్ని నీళ్లలో వేసి ఉండలు లేకుండా కలుపుకోవాలి. ౹ి మరో గిన్నె తీసుకుని అందులో నీళ్లు పోసి స్టవ్ పై పెట్టుకోవాలి. ౹ి నీళ్లు మరిగేటప్పుడు ముందుగా నీటిలో ఉండలు లేకుండా కలిపి పెట్టుకున్న రాగి పిండిని ఈ నీటిలో వేసుకోవాలి. ౹ి తగినంత ఉప్పు, తగినంత మజ్జిగ వేసుకోవాలి. ౹ి ఆ మిశ్రమం దగ్గరికి వచ్చేంత వరకు కలుపుతూ ఉండాలి. ౹ి తర్వాత స్టవ్ పై నుండి దించి చల్లార్చుకోవాలి. ౹ి కొత్తిమీర, పుదీనా వేసుకుంటే రాగి జావ సిద్ధమైనట్లే. ౹ి కొద్దిగా కారంగా కావాలనుకుంటే కారం వేసుకుని రాగి జావను తాగొచ్చు.


## వడదెబ్బ తగిలిన వెంటనే చేయాల్సిన ప్రథమ చికిత్స ఇదే

అధిక వేడిని శరీరం తట్టుకోలేక వడదెబ్బ బారిన పడుతుంది. శరీరంలో ఎలక్ట్రోలైట్స్ తగ్గి, డీహైడ్రేషన్ బారిన పడడం వల్ల వడదెబ్బ కలుగుతుంది. బయట ఉష్ణోగ్రతలు పెరుగుతున్నప్పుడు శరీరం తనలోని వేడిని నియంత్రించుకోలేక విఫలమవుతుంది. అలాంటి సమయంలోనే వడదెబ్బలాంటి ప్రాణాపాయ పరిస్థితులు ఏర్పడతాయి. వెంటనే ప్రథమ చికిత్స చేస్తే వారిని ప్రాణాపాయ పరిస్థితి నుంచి కాపాడుకోవచ్చు.

వడదెబ్బ లక్షణాలు
వడదెబ్బ తగిలిన వెంటనే శరీర ఉష్ణోగ్రత పెరిగిపోతుంది. ఒక్కోసారి 104ఓ ఫారెన్ హీట్ దాటుతుంది. అపస్మారక స్థితిలోకి చేరుకుంటారు. గుండె వేగంగా కొట్టుకోవడం, శ్వాస వేగంగా లేదా తక్కువగా తీసుకోవడ, రక్తపోటు పెరగడం లేదా తగ్గడం, చెమట పట్టకపోవడం, వికారం, వాంతులు కావడం, స్పృహ కోల్పోవడం వంటివన్నీ జరుగుతాయి. వడదెబ్బ తగిలిన వెంటనే ప్రాథమిక చికిత్సను అందిస్తే వారిని కాపాడుకోవచ్చు.

ప్రథమ చికిత్స ఇలా...
వడదెబ్బ తగిలిన రోగిని చల్లని నీటిలో ముంచిన వస్త్రంతో తుడవాలి. అలా శరీరం అంతా తుడుస్తూ ఉండడం వల్ల శరీర ఉష్ణోగ్రత తగ్గుతూ ఉంటుంది. శరీర ఉష్ణోగ్రత 101 డిగ్రీలు వచ్చే వరకు అలా చల్లని నీటితో వస్త్రంతో తుడుస్తూ ఉండాలి. చల్లని పానీయాలను అందించాలి. ఎటువంటి మందులు ఇవ్వకూడదు. గాలి తగిలేచోట ఉంచాలి. ఉప్పు కలిపిన మజ్జిగ లేదా గ్లూకోజ్ వాటర్ లో కాస్త ఉప్పు కలిపి తాగించడం మంచిది. ఓఆర్ఎస్ అందుబాటులో ఉంటే దాన్ని తాగిస్తే ఎంతో మేలు. ఈ పనులు చేస్తూనే మరోపక్క ఆసుపత్రికి తీసుకెళ్లే ఏర్పాట్లు కూడా చేయాలి. ఎందుకంటే కొంతమందిలో వడదెబ్బ తీవ్రంగా కొడితే ప్రాణానికే ప్రమాదం కావచ్చు.

ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?
ఎండలు పెరిగిపోతున్న ఈ కాలంలో వడదెబ్బ కొట్టకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవడం మంచిది. బయట ఉష్ణోగ్రత అధికంగా ఉన్న సమయంలో ఎక్కువసేపు ఎండకు గురవ్వకపోవడమే మంచిది. బయటికి వెళ్లే ముందు చల్లని పానీ-యాలు తాగి వెళ్లాలి. కాఫీ, టీలకు దూరంగా ఉండాలి. మద్యాన్ని పూర్తిగా మానేయాలి. లేత రంగులో ఉండే వస్త్రాలు ధరించాలి. అవి వదులుగా ఉండేలా చూసుకోవాలి. ఎండలో బయటికి వెళ్లినప్పుడు వాటర్ బాటిల్ దగ్గర ఉంచుకోవడం అన్ని విధాలా మంచిది.



ఎండలు పెరుగుతున్నప్పటినుంచి రోజూ మజ్జిగ తాగడం అలవాటు చేసుకోవాలి. వడదెబ్బను తట్టుకునే శక్తిని పానీయాలు అందిస్తాయి. చల్లని పానీయాలు, మజ్జిగ తాగడం వల్ల శరీరంలో ఎలక్ట్రోలైట్స్ పడిపోకుండా ఉంటాయి. వేసవిలో ఆహారపు అలవాట్లను కూడా మార్చుకోవడం మంచిది. దాహాన్ని పెంచేసే మాంసాహారాన్ని, మసాలా నిండిన ఫుడ్‌కు, స్పైసీ ఫుడ్‌కు దూరంగా ఉండటం మంచిది.

## డస్ట్ అలర్జీ ఉందా.. ఇంటిని ఇలా క్లీన్ చేయండి..

అలర్జీ.. చాలా సమస్యలకి ఈ చిన్న సమస్య కారణం. దీని వల్ల ఎన్నో ఇబ్బందులు ఎదురవుతాయి. ఇంట్లోని చిన్న దుమ్ము వల్ల ఈ సమస్య ఎక్కువగా వస్తుంది. అలాంటప్పుడు ప్రతి మూలని చక్కగా క్లీన్ చేయడం అనేది చాలా ముఖ్యం. కానీ, మనం అలా చేయలేం. ఎలా క్లీన్ చేయాలో తెలియదు. అలాంటివారికి ఓ అవగాహన కోసమే ఈ టిప్స్.

**ఇంట్లోని క్రిములే కారణం..**

ఆస్తమా, ఇతర బ్రీథింగ్ ప్రాబ్లమ్స్ రావడానికి ఇంట్లోని దుమ్ము కారకాలు ముఖ్య కారణం. వీటిని తొలగిస్తే చాలా వరకూ సమస్యలు దూరమవుతాయి. అందుకే ఎప్పటికప్పుడు ఇంటిని క్లీన్ చేస్తుండాలి. ఎంత క్లీన్ చేసినా, చేసే టైమ్‌లో, చేశాక కూడా కొన్ని క్రిముల వల్ల చాలా సమస్యలు వస్తాయి. అలాంటి వారు కొన్ని టిప్స్ పాటించడం మంచిది.

**మాస్క్..**

ఇల్లు క్లీన్ చేసేటప్పుడు మాస్క్ వాడాలి. ముఖ్యంగా అలర్జీ వంటి సమస్యలు ఉన్నవారు డిస్పోజబుల్, ఉతికిన మాస్కలను వాడండి. ఇవి కూడా స్కిన్ ఫ్రెండ్లీగా ఉండాలి. చర్మానికి ఇబ్బంది పెట్టకుండాలి. కాటన్ మాస్కులు వాడండి.

**క్లీన్ చేశాక..**

చాలా మంది మైక్రోఫైబర్ క్లాత్స్, కాటన్ టవల్స్‌తో ఇంటిని క్లీన్ చేస్తుంటారు. వీటితో క్లీన్ చేశాక చక్కగా వాటిని నీటితో ఉతకడం మంచిది. మాప్స్ హెడ్స్ క్లీన్ చేయాలి. ఎప్పటికప్పుడు మాప్ హెడ్స్ క్లీన్ చేయడం మంచిది.

**డిస్పోజబుల్ మంచివి..**

సింథటిక్ డస్టింగ్ వైప్స్ వంటి వాటికి దుమ్ము త్వరగా ఆకర్షిస్తాయి. అందుకే వీటిని వాడాక మళ్ళీ వాడకపోవడమే మంచిది. ఇవి తక్కువ ధరకే లభించడమే కాకుండా క్రిములని కూడా



దూరం చేస్తాయి. కాబట్టి వీటిని వాడడం చాలా మంచిది.

**క్లీనర్స్..**

చాలా మంది క్లీనింగ్ కోసం డిటర్జెంట్స్, స్టెయిన్ రిమూవల్ ప్రోడక్ట్స్ తీసుకుంటారు. అయితే, వాటిని వాడే ముందు లేబుల్స్ చేయడం మంచిది. ఇవి కూడా సువాసన లేనివి ప్లేన్‌వి తీసుకోవడం మంచిది. వైట్ వెనిగర్, బేకింగ్ సోడాతో కూడా క్లీన్ చేయొచ్చు. వీటిలో చక్కగా నిమ్మరసం కలిపి క్లీన్ చేయండి.

**వారానికి ఓసారి దుప్పట్లు..**

చాలా మంది పడక బట్టల్ని అంతగా పట్టించుకోరు. కానీ, ఎక్కువగా అలర్జీ కారక క్రిములు వీటిపైనే ఉంటాయి. కాబట్టి, వీటిని కచ్చితంగా వారానికి ఓసారైనా క్లీన్ చేయాలి. క్లీన్ చేశాక కచ్చితంగా ఎండలో ఆరబెట్టాలి.

## కళ్లు బాగా కనిపించాలంటే.. ఇవి కచ్చితంగా తినాలి..!



మన శరీరంలోని జ్ఞానేంద్రియాల్లో అతి ముఖ్యమైనవి కళ్లు. కళ్లు సరిగ్గా పనిచేయకపోతే.. ఏ పని సరిగ్గా చేయలేం. చదవడానికి, రాయడానికి, సాధారణ పనులు చేయడానికీ కష్టంగా మారుతుంది. ప్రస్తుతం ఉన్న వాతావరణ పరిస్థితులు, కాలుష్యం, ఆహారపు అలవాట్లు, లైఫ్‌స్టైల్, మొబైల్ ఫోన్ల వాడకం కారణంగా.. దృష్టి సమస్యలతో భాదపడేవారి సంఖ్య రోజు-రోజుకూ ఎక్కువవుతోంది. దృష్టి సమస్యలతో బాధపడేవారు, కంటి చూపును రక్షించుకోవాలనుకునేవారు.. వారి డైట్ ఏ పోషకాలు చేర్చుకోవాలో ఈ స్టోరీలో చూద్దాం

లుటిన్, జియాక్సంతిన్..


లుటిన్, జియాక్సంతిన్ మన కంటిలో ఉండే.. కెరోటినాయిడ్లు. ఇవి సూర్యరశ్మి నుంచి కంటిని రక్షిస్తాయి. ఇవి లైట్ ఫిల్టర్‌గా పనిచేస్తాయి, యూవీ కిరణాల వల్ల కంటి కణజాలాలు దెబ్బతినకుండా కాపాడతాయి. అరోగ్యకరమైన కంటి కణాలకు హాని చేసే ఫ్రీ రాడికల్స్, అన్‌స్టేబుల్ మాలిక్యూల్స్ నుంచి జియాక్సంతిన్ రక్షిస్తుంది. లుటిన్ జియాక్సంతిన్ పొందడానికి.. మీ డైట్‌లో ముదరు ఆకుపచ్చ కూరలు, గుడ్లు, పసుపు, ఆరెంజ్ రంగు పండ్లు, బ్రోకలీ, మొక్కజొన్న, బఠానీ, కాలే వంటి ఆహార పదార్థాలు తీసుకోండి.
విటమిన్ సి ని ఆస్కార్బిక్ యాసిడ్ అని కూడా అంటారు. విటమిన్ సి ఆక్సిజన్ తీసుకోవడం, కంటి లోపల ఆక్సిజన్ తక్కువ స్థాయిని నిర్వహించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. లెన్స్, విట్రస్‌లో ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించడానికి, కంటి శుక్లాలం ప్రమాదాన్ని తగ్గించడానికి విటమిన్ సి సహాయపడుతుంది. విటిమిన్ సి అధికంగా ఉండే... కివి, క్యాప్సికమ్, టమాటా, బ్రోకలీ, పాలకూర, జామ కాయ, సిట్రస్ పండ్లు, ద్రాక్ష పండ్లు మీ ఆహారంలో చేర్చుకోండి.

AP 4PG 23 11 2025 SUNDAY qxp_Layout 1 22-11-2025 09:50 PM Page 4



# 250 ఏళ్ల కంపెనీకి బ్రాండ్ అంబాసిడర్‌గా శ్రీలీల.. రెమ్యునరేషన్ ఎన్ని కోట్లంటే?





కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన మైసూర్ శాండల్ సోప్‌కు స్టార్ హీరోయిన్ తమన్నా భాటియాను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడంపై కన్నడ సీమ రగిలిపోతోన్న సంగతి తెలిసిందే. దాదాపు 6.2 కోట్ల పారితోషికంతో తమన్నాకు ఈ బాధ్యతను కట్టబెట్టింది సిద్ధరామయ్య ప్రభుత్వం. అయితే కర్ణాటకలో ఎంతో మంది ప్రముఖులు, ప్రతిభావంతులు ఉండగా పరాయి రాష్ట్రానికి చెందిన నటిని మైసూర్ శాండల్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడం వివాదానికి దారి తీసింది. కర్ణాటక సంఘాలు, పార్టీలు, ప్రముఖులు ప్రభుత్వ తీరును తప్పుబడుతున్నారు. ఈ క్రమంలో కర్ణాటకకి చెందిన యువ కథానాయిక శ్రీలీల అదిరిపోయే ఆఫర్ అందుకున్నారు. ఈ వివరాల్లోకి వెళితే..

చేతినిండా సినిమాలతో శ్రీలీల బిజీ ప్రస్తుతం టాలీవుడ్‌లో బిజీగా ఉన్న హీరోయిన్ ఎవరంటే ఖచ్చితంగా వినిపించే పేరు శ్రీలీల. ధమాకాతో లైమ్ లైట్‌లోకి వచ్చిన ఈ ముద్దగుమ్మ ఆ తర్వాత భగవంత్ కేసరి, గుంటూరు కారం వంటి భారీ బడ్జెట్ సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంది. ఇక పుష్ప 2లో కిస్సిక్ సాంగ్‌తో దేశాన్ని ఊపేసి నేషనల్ వైడ్ పాపులర్ అయ్యింది. అందం, అభినయం, డ్యాన్స్‌తో క్రేజీ ఆఫర్లు పట్టేస్తోంది. చాలా చిన్న వయసులోనే బాలీవుడ్ ఆఫర్ కూడా అందుకోవడంతో శ్రీలీల అదృష్టంపై సీనియర్ హీరోయిన్లు, అప్ కమింగ్ హీరోయిన్లు అసూయ పడుతున్నారు. ఏళ్లుగా నిరీక్షిస్తున్న తమ వల్ల కానిది శ్రీలీల ఈజీగా సాధిస్తోందని కుళ్లుకుంటున్నారు.

ఆషికి 3తో బాలీవుడ్‌లోకి బాలీవుడ్ స్టార్ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన ఆషికి 3 అనే సినిమా ద్వారా బాలీవుడ్‌లో అడుగుపెడుతున్నారు శ్రీలీల. అనురాగ్ బసు ఈ చిత్రానికి దర్శకుడు. దీపావళి కానుకగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నారు. దీనిలో భాగంగా శరవేగంగా సినిమాను పరుగులు పెట్టిస్తున్నాడు అనురాగ్. అయితే అషికి 3 ఇంకా సెట్స్ మీద ఉండగానే శ్రీలీల హిందీలో మరో ఆఫర్ అందుకున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. మరో స్టార్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రా సరసన శ్రీలీల ఆడిపడనుందట. ఆనంద్ ఎల్ రాయ్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. రాజ్ సాండియాలా దర్శకత్వం వహిస్తారని బీటౌన్ టాక్. అయితే దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఇక తెలుగులో జూనియర్, మాస్ జాతర, లెనిన్, తమిళంలో పరాశక్తి సినిమాలలో శ్రీలీల నటిస్తున్నారు.

టాప్ బ్రాండ్స్‌కు అంబాసిడర్‌గా సినిమా హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటున్నారు. ఇక బ్రాండ్ అండార్స్‌మెంట్స్‌తోనూ ఈ ముద్దుగుమ్మ భారీగా సంపాదిస్తోందట. న్యూడ్ స్కిన్ కేర్, అమృత గ్రూప్, ప్రెస్టా వుమెన్స్ వేర్, నీరూస్ తదితర బ్రాండ్స్‌కు శ్రీలీల అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. తాజాగా శ్రీలీల అండార్స్‌మెంట్స్ కెరీర్‌లోనే మైల్ స్టోన్ అనదగ్గ ఆఫర్ వచ్చింది.

శ్రీలీలతో యూకే కంపెనీ డీల్ పర్సనల్ కేర్, కాస్మోటిక్స్, ఫ్రాగ్‌రెన్సెస్ విభాగంలో ప్రపంచంలోని అగ్రగామి సంస్థల్లో ఒకటైన యార్డ్లే లండన్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికయ్యారు. లండన్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ కంపెనీకి దాదాపు 255 ఏళ్ల చరిత్ర ఉండగా.. ప్రపంచంలోని అత్యంత పురాతన కంపెనీల్లో ఒకటిగా యార్డ్లేకు పేరుంది. 2009లో యార్డ్లేను భారత కార్పొరేట్ దిగ్గజం విప్రో ఎంటర్‌ప్రైజెస్ కొనుగోలు చేసింది. ఇంతటి చరిత్ర కలిగిన ఈ సంస్థలోని ఫ్రాగ్‌రెన్సెస్ విభాగానికి గాను భారత్‌లో శ్రీలీల ప్రమోట్ చేయనుండటం విశేషం.

పారితోషికం ఎంతంటే? అయితే ఇందుకు గాను శ్రీలీల ఎంత మొత్తంలో పారితోషికం అందుకుంటున్నారన్నది తెలియరాలేదు. ప్రస్తుతం బ్రాండ్ ప్రమోషనింగ్ కోసం రూ.50 లక్షల నుంచి రూ.75 లక్షల మధ్య శ్రీలీల ఛార్జ్ చేస్తుండటంతో ఇది కూడా అదే స్థాయిలో లేదా ఆపైనా ఉండే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. యార్డ్లే నుంచి శ్రీలీల పారితోషికంగా ఎంత మొత్తం వసూలు చేస్తున్నారనే దానిపై త్వరలోనే మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉంది.




# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..

ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేర-ువైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పు-రస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.


అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచింది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యూరిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు.పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉ-ంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# మహేష్ బాబు వదిలేసిన 1800 కోట్ల సినిమా.. థియేటర్లు బద్దలయ్యేవి.. ఆ మూవీ ఏంటంటే?





సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం ఇండియాస్ బిగ్గెస్ట్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్ లోనే మూడవ షెడ్యూల్ జరుగుతోంది. చిత్రీకరణ విషయంలో మాత్రం జక్కన్న ఎస్. ఎస్. ఎం.బి 29 సినిమాను శరవేగంగా కొనసాగిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. మలయాళం సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిస-్తున్నారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే మహేష్ బాబు చివరిగా గుంటూరు కారం చిత్రంతో ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. అది సూపర్ స్టార్ మహేష్ బాబు ఇప్పటివరకు రెగ్యులర్ క్యారెక్టర్లలోనే నటిస్తూ వచ్చారు. కానీ అభిమానులు మాత్రం ఆయనను పవర్ఫుల్ రోల్స్ లో చూడాలని ఎంతగానో ఆశిస్తున్నారు. ఈ క్రమంలోనే మహేష్ బాబు వదిలే-సుకున్న 1870 కోట్ల సినిమా గురించి తాజాగా న్యూస్ బయటకు వచ్చింది. ఆ సినిమా చేసి ఉంటే మాత్రం మహేష్ బాబు ఇండియా ను షేక్ చేసే వారిని సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలిస్తే అందరూ షాక్ అవ్వాల్సిందే. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబినేషన్లో వచ్చిన పుష్ప చిత్రమే కావడం విశేషం. అయితే ఈ సినిమాకు మొదట హీరోగా మహేష్ బాబు అని అనుకున్నట్టుగా ఇప్పుడు తెలుస్తోంది. కానీ మహేష్ బాబు ఆ సినిమాలు వదులుకోవడంతో అల్లు అర్జున్ వద్దకు వెళ్లిందని ఫిల్మ్ సర్కిల్స్ లో గుసగుసలు నడుస్తున్నాయి. ఇక అల్లు అర్జున్ టెర్రిఫిక్ పెర్ఫార్మెన్స్ తో పుష్ప, పుష్ప 2 చిత్రాలు ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేశాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

రీసెంట్ గా వచ్చిన పుష్ప 2 చిత్రం ఏకంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసింది. 1870 కోట్లు గ్రాస్ కలెక్ట్ చేసి ఇండియాలోనే హైయెస్ట్ గ్రాస్ కలెక్ట్ చేసిన రెండవ సినిమాగా రికార్డు సెట్ చేసింది. బాహుబలి 2 సాధించిన బాక్సాఫీస్ కలెక్షన్లు 1810 కోట్లను దాటేసి మరి ఈ రికార్డును సెట్ చేయడం సెన్సేషన్ గా మారింది. మన వైపు అల్లు అర్జున్ కు పుష్ప పాత్రలో నటించినందుకు ఏకంగా బెస్ట్ యాక్టర్ విభాగంలో నేషనల్ అవార్డు వరించిన సంగతి తెలిసిందే. ఇక నెక్స్ట్ పుష్ప 3 కూడా రాబోతుంది. ఆ పార్ట్ లో విజయ్ దేవరకొండ నటిస్తారని తెలుస్తోంది.

అయితే ఇంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిన పుష్ప చిత్రాన్ని మహేష్ బాబు ఎందుకు వదులుకున్నారా అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ క్వశ్చన్ గా మారింది. అయితే పుష్ప చిత్రం ప్రారంభానికి ముందు మహేష్ బాబు ఇంట్లో వరుసగా విషాదాలు నెలకొనడం, గుంటూరు కారం చిత్రం తర్వాత ఎస్ఎస్ రాజమౌళి తో సినిమాకు కమిట్ అవ్వడమే కారణం అని తెలుస్తుంది. ఇక పుష్ప చిత్రమే కాదు, శంభాజీ మహారాజ్ జీవిత కథతో వచ్చిన చావా చిత్రాన్ని కూడా మహేష్ బాబు వదిలేసారంట. ఈ హిస్టారికల్ ఫిలిం లో మహేష్ బాబు నటించిన మాత్రం మరింత బీభత్సం సృష్టించే వారిని ఫ్యాన్స్ అభిప్రాయపడ్డారు. ఇలా తన ముందుకు వచ్చిన రెండు బ్లాక్ బస్టర్ మూవీస్ ను మహేష్ బాబు వదులుకోవడం ఆసక్తికరంగా మారింది. ఎస్. ఎస్. ఎం.బి 29 తో మాత్రం ఇండియన్ బాక్సాఫీస్ రికార్డులను చెల్లాచెదురు చేస్తారని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఆ ప్రాజెక్టుకు మార్కెట్లోనూ భారీ డిమాండ్ ఉండింది.

# భైరవం మూవీ రివ్యూ అండ్ రేటింగ్

వీపురంలో జమీందార్ వంశానికి చెందిన గజపతి (మనోజ్ మంచు)కి గ్రామంలో పేరు ప్రతిష్టలు ఉన్నప్పటికీ.. పేదరికం వెంటాడుతుంటుంది. గజపతికి తన ఊరిలోనే పెద్దరికాన్ని ప్రదర్శించే వరద (నారా రోహిత్), అనాథగా బతికే శ్రీను (బెల్లంకొండ శ్రీను) ప్రాణస్నేహితులుగా ఉ-ంటారు. ఇదిలా ఉండగా, ఆ గ్రామంలోని ఆలయ ధర్మకర్తగా గజపతి నానమ్మ (జయసుధ) ఉంటారు. ఆలయ భూములు కాజేయడానికి మంత్రి (శరత్ లోహితస్య) పన్నాగం పన్నుతాడు.

అనాథ అయినప్పటికీ శ్రీనును కన్నబిడ్డగా ప్రజలు ఎందుకు చూస్తారు? శ్రీనుతో వెన్నెల (అదితి శంకర) లవ్ ట్రాక్ ఎలా సాగింది? గజపతిని భార్య నీలిమ (ఆనంది) ఎలా వేధించింది. భార్య ఒత్తిళ్లకు గజపతి తన మనసును ఎలా మార్చుకొన్నాడు. ప్రాణస్నేహితులుగా ఉండే గజపతి, వరద, శ్రీను మధ్య మంత్రి ఎలా చిచ్చు పెట్టారు. వరద స్నేహం కోసం ప్రాణాలిచ్చేంత ప్రేమ ఉన్న గజపతి తన స్నేహితులకు ఎందుకు ఎదురు తిరిగాడు? వరద, గజపతి, శ్రీను మధ్య విభేదాలు ఎలాంటి పరిస్థితులకు దారి తీశాయి? అనే ప్రశ్నలకు సమాధానమే భైరవం సినిమా కథ.

పోలీస్ ఇన్స్‌పెక్టర్ (సంపత్ రాజ్) తన ఉద్యోగానికి రాజీనామాను పై అధికారికి సమర్పించడంతో సినిమా హై నోట్‌లో మొదలవుతుంది. తన రాజీనామాకు కారణం చెప్పడం మొదలు పెట్టడంతో దేవీ పురంలో ముగ్గురు ప్రాణ స్నేహితుల కథను ఎమోషనల్‌గా దర్శకుడు ప్రారంభించాడు. ముగ్గురు హీరోల ఇంట్రడక్షన్, ఎలివేషన్స్‌ను బాగానే డిజైన్ చేశాడు. ఆ తర్వాత శ్రీను ప్రేమ కథ, వరద, గజపతి ఫ్యామిలీ మధ్య ఉండే అన్యోన్యతను, కథను ఎస్టాబ్లిష్ చేయడానికి కాస్త టైమ్ ఎక్కువగా తీసుకొన్నట్టు అనిపిస్తుంది. ఫస్టాఫ్‌ను రెగ్యులర్, రొటీన్ ఫార్మాట్‌తో నడిపించినప్పటికి.. ఇంటర్వెల్ ముందు పవర్‌ఫుల్ ఎపిసోడ్‌తో తొలిభాగాన్ని ముగించి సెకండాఫ్‌పై ఆసక్తిని పెంచాడు.

అయితే ముగ్గురు హీరోల మధ్య ఎమోషన్స్, బాండింగ్‌ను బలంగా ఎస్టాబ్లిష్ చేయాల్సి ఉన్నప్పటికీ.. ఆ దిశగా ప్రయత్నం సరిగా చేయలేదనే ఫీలింగ్ కలుగుతుంది. భావోద్వేగంతో చెప్పాల్సిన సన్నివేశాల్లో యాక్షన్ నింపడం వల్ల సినిమాలో సోల్ కాస్త మిస్ అయిందనిపిస్తుంది. ఇలాంటి లోపాలు ఉన్నప్పటికీ.. మామిడితోట సీన్ నుంచి మూవీలో సన్నివేశాలు నెక్స్ట్ రేంజ్‌లోకి వెళ్తాయి. క్లైమాక్స్ సన్నివేశాలను చిత్రీకరించిన తీరు విజయ్ కనకమేడల ప్రతిభ ఎంతో తెలుస్తుంది. సెకండాఫ్‌ను ఇంకాస్త బెటర్‌గా డిజైన్ చేయాల్సిందనే ఫీలింగ్ కలుగుతుంది. నటీనటుల ఫెర్ఫార్మెన్స్ విషయానికి వస్తే.. బెల్లంకొండ శ్రీనివాస్ ఈ సినిమాకు బ్యాక్ బోన్‌గా నిలిచాడు. సినిమాలోని ఎమోషనల్ కంటెంట్‌ను తన పాత్ర ద్వారా బాగా ఎలివేట్ చేశాడు. నటుడిగా మరింత మెచ్యూరిటీని చూపించాడు. ప్రీ క్లైమాక్స్ నుంచి క్లైమాక్స్ సన్నివేశాల్లో తనలోని నట విశ్వరూపాన్ని చూపించే ప్రయత్నం చేశాడు. నారా రోహిత్, మనోజ్‌తో పాత్రలతో మమేకమై మంచి బాండింగ్‌ను ఆన్ స్క్రీన్‌పై ఎలివేట్ చేశాడు. ఇక మనోజ్ మంచు నటుడిగా మరో రేంజ్ పెర్ఫార్మెన్స్ చేశాడు. కాస్త విరామం తీసుకొన్నప్పటికీ.. సూపర్ క్యారెక్టర్‌తో రీ ఎంట్రీతో అదరగొట్టాడు. ఇండస్ట్రీలో తన టైమ్ స్టార్ట్ అయిందని గజపతి పాత్ర ద్వారా చాటి చెప్పాడు. నారా రోహిత్ విషయానికి వస్తే.. వరద పాత్రలో హుందాగా కనిపించాడు. తన పాత్రకు ఎంత ఎమోషన్ కావాలి? ఎంత యాక్షన్ కావాలో అంతే సమతుల్యాన్ని పాటించి సటిల్‌గా స్క్రీన్ పై కనిపించాడు. ఇక నాన్నమ్మగా జయసుధ పాత్ర అంతంత మా-త్రమేగానే ఉన్నప్పటికీ.. స్క్రీన్ మీద కనిపించినంత సేపు ఆమె ప్రజెన్స్ బాగుంది. ఈ సినిమా కథను నడిపించే పాత్రలో నీలిమగా ఆనంది నటన బాగుంది. కేవలం గ్లామర్ పరంగానే కాకుండా ఆనంది పాత్రల స్వరూపాన్ని, సినిమా కథ దిశను మార్చే పాత్రలో ఒదిగిపోయింది. ఇక నారా రోహిత్ భార్య పాత్రలో పూర్ణిమగా దివ్య పిళ్లై ఎమోషనల్ కంటెంట్‌ను సినిమాకు అందించే విధంగా పెర్ఫార్మ్ చేశారు. వెన్నెల కిషోర్ కామెడీ పెద్దగా వర్క్ కాలేదు. సంపత్ రాజ్, శరత్, అజయ్, ఇతర పాత్రలు సినిమాలో గుర్తుంచుకొనే పాత్రల్లో కనిపించారు.

టెక్నికల్ అంశాల విషయానికి వస్తే.. ఈ సినిమాకు శ్రీ చరణ్ పాకాల మ్యూజిక్ ప్రధానమైన బలంగా మారింది. బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తోనే కాకుండా హీరోల ఇంట్రడక్షన్ సాంగ్ సంక్రాతి పాట, అలాగే వెన్నెల, గిచ్చు గిచ్చు సాంగ్ ఆడియో పరంగా ఫుల్ జోష్‌ను కలిగిస్తే.. తెర మీద అదే జోష్‌ను చూపించారు. ఇక ఈ సినిమాలో మంచి మాస్ యాక్షన్ ఎపిసోడ్స్ ఉన్నాయి. వాటితో గ్రామంలోని వాతవరణాన్ని హరి కె వేదాంతం చక్కగా, చాలా సహజంగా చిత్రీకరించాడు. కేకే రాధామోహన్ ఈ మూవీని రాజీ లేకుండా మంచి క్వాలిటీతో సినిమాను అందించారు. ప్రొడక్షన్ వాల్యూస్ హై స్టాండర్డ్‌లో ఉన్నాయి. కంటెంట్‌పై మరింత దృష్టిపెట్టి ఉంటే బెస్ట్ మాస్ యాక్షన్ మూవీ అయి ఉండేదనిపిస్తుంది. తమిళంలో సూపర్ హిట్ అయిన గరుడన్ సినిమాకు భైరవం రీమేక్. ఈ సినిమాలో అన్ని రకాలు ఎమోషన్స్ ఉ-ంటాయి. కొన్ని చోట్ల భావోద్వేగాలు లోపించాయి. యాక్షన్ పార్ట్ సినిమా ఫ్లేవర్‌ను మార్చేసింది. పాటల బాగున్నప్పటికీ వాటి ప్లేస్ మెంట్ సరిగా లేకపోవడం వల్ల మంచి ఫ్లోలో వెలుతున్న స్టోరికి బ్రేకులు వేశాయా? అనిపిస్తుంది. ఈ సినిమా పక్కా మాస్ ఎంటర్‌టైనర్. బెల్లంకొండ శ్రీను, నారా రోహిత్, మనోజ్ మంచు ఫెర్ఫార్మెన్స్ ఈ సినిమాకు హైలెట్. కథ పరంగా పాత కథే.. కాకపోతే డిఫరెంట్‌గా చేయాలన్న ప్రయత్నం కొంత ట్రాక్ తప్పింది. టోటల్‌గా ఈ సినిమాను థియేటర్‌లో ఓసారి చూసేయొచ్చు అనేది నా అభి-ప్రాయం.




PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com